ఎస్.ఐ. ప్రిలిమినరీ రాత పరీక్ష

పేపర్	సబ్జెక్ట్	మార్కులు
అర్థమెటిక్, టెస్ట్ ఆఫ్ రీజనింగ్ మెంటల్ ఎబిలిటీ (ఆబ్జెక్టివ్ తరహా)		100
జనరల్ స్టడీస్ (ఆబ్జెక్టివ్ తరహా)		100

పరీక్ష సమయం 3 గం॥లు ఉంటుంది.

ప్రిలిమినరి టెస్టులో అన్ని కేటగిరిల (OC,BC,SC,ST) వారికి 30% మార్కులు సాధిస్తే సరిపోతుంది. 200 మార్కులకు గాను 60 మార్కులు సాధిస్తే సరిపోతుంది.

ఎస్.ఐ. మెయిన్స్ రాత పరీక్షలో

పేపర్	సబ్జెక్ట్		మార్కులు
పేపర్-1	ఇంగ్లీష్	PART-A ఆబ్జెక్టివ్	25
		PART-B వ్యాసరూప తరహా	75
పేపర్-2	తెలుగు	PART-A ఆబ్జెక్టివ్	25
		PART-B వ్యాసరూప తరహా	75
పేపర్-3	అర్థమెటిక్, టెస్ట్ ఆఫ్ రీజనింగ్ & మెంటల్ ఎబిలిటీ (ఆబ్జెక్టివ్ తరహా)		200
పేపర్-4	జనరల్ స్టడీస్ (ఆబ్జెక్టివ్ తరహా)		200

రాత పరీక్ష ఒక్కో పేపర్‌కు 3 గం॥ల సమయం ఉంటుంది.

పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షా విధానము.

సబ్జెక్టు	మార్కులు
ప్రిమిలినరీ రాత పరీక్ష	200
మెయిన్స్ రాత పరీక్ష	200
రాత పరీక్ష సమయం	3 గం॥లు ఉంటుంది

♦ ప్రిలిమినరి టెస్టులో (SI& కానిస్టేబుల్) అన్ని కేటగిరిల (OC,BC,SC,ST)వారికి 30% క్వాలిఫై మార్కులు నిర్ణయించారు. 200 మార్కులకు గాను 60 మార్కులు సాధిస్తే సరిపోతుంది.

♦ ప్రిలిమినరి టెస్టులో 20% నెగిటివ్ మార్కులు కేటాయించారు. (5 తప్పులకు 1 మార్కు మైనస్ అవుతుంది)

♦ మెయిన్ ఎగ్జామ్‌లోని పేపర్-1లో ఇంగ్లీష్‌లో పార్ట్-ఎ Objectiveలోని & పేపర్-2లో తెలుగులో పార్ట్-ఎలోని 25 మార్కులకుగాను ప్రతి నాలుగు తప్పులకుగాను ఒక మార్కు మైనస్ అవుతుంది. (25% నెగిటివ్ మార్కులు కలదు).

♦ మెయిన్ ఎగ్జామ్‌లో SI పేపర్- 3, 4 లలో నెగిటివ్ మార్కులు లేవు & కానిస్టేబుల్ మెయిన్స్‌లో నెగిటివ్ మార్కులు లేవు.

♦ పురుషులకు 1600 మీ. రన్నింగ్‌కు 100 మార్కులు కేటాయించారు. (ఈ మార్కులను రన్నింగ్‌లో మేరిట్ ఆదారంగా కేటాయిస్తారు)

♦ మహిళలు 800 మీ. రన్నింగ్‌కు 100 మార్కులు కేటాయించారు. (ఈ మార్కులను రన్నింగ్‌లో మేరిట్ ఆదారంగా కేటాయిస్తారు)

♦ సివిల్, ఫైర్ ఆఫీసర్, ఫైర్ మేన్, డిప్యూటి జైలర్స్, జైల్ వార్డెన్స్ పోస్టులకు మెయిన్స్ రాత పరీక్షలోని మార్కుల ఆదారంగా ఎంపిక ఉంటుంది.

♦ AR, SARCPL, SPF, TSSP, (SI & కానిస్టేబుల్స్ సెలక్షన్స్ రాత పరీక్షలోని మార్కులతో పాటు, 800 మీ, 1600 మీ, మేరిట్‌కు కేటాయించిన 100 మార్కులలో సాధించిన మార్కులు కలుపుకొని ఎంపిక ఉంటుంది.

♦ లోకల్ అభ్యర్థి ఎంపిక 1 నుండి 7వ తరగతి వరకు జిల్లా పరిధి స్టడీ సర్టిఫికేట్ ఆదారంగా ఎంపిక చేస్తారు.

S.I & PC పరీక్షలలో విజయం సాధించాలంటే అభ్యర్థి Arithametics, Reasoning & Pure Maths అంశాలపై పట్టు సాధించడం అవసరం. ఈ మూడింటిపై పట్టు సాధిస్తే అభ్యర్థి పై పరీక్షలలో విజయం సాధించడం ఖాయం 10 సం॥రాల క్రితం పరీక్షలలో వచ్చిన ప్రశ్నలను, ఈ మధ్య 2016, 2019 సం॥రాలలో వచ్చి ప్రశ్నలను గమనిస్తు, ఈ పేపర్‌లోని ప్రశ్నల కాఠిన్యత స్థాయి పెరిగిందనే విషయం అర్థం అవుతుంది. పోలీస్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు పెరగడం, రెగ్యులర్ గా రిక్రూట్‌మెంట్‌లు జరగడం, పరీక్ష పత్రాలను JNTU లాంటి జాతీయ యూనివర్సిటీలు తయారు చేయడం, ప్రశ్నలు కఠినంగా రావడానికి కారణాలు కావచ్చు. రాబోయే పరీక్షలలో ప్రశ్నలు ఇంకా కఠినంగా ఉండే అవకాశం ఉంది. ఏదీ ఏమైనప్పటికీ పక్కా ప్రణాళికతో కూడిన లాంగ్‌టర్మ్ ప్రిపరేషన్, Concept ను అర్థం చేసుకుంటూ చదవడం, లాజికల్ షార్ట్‌కట్స్‌ను గుర్తించుకోవడం, గత పరీక్ష పేపర్స్‌ను గమనించి ప్రశ్నల సరళిని (Blue print) అర్థం చేసుకోవడం, రోజు రోజుకు ప్రతి చాప్టర్‌లో Regular గా practice పెంచుకుంటూ రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేయడం లాంటివి ఈ ప్రిపరేషన్‌లో కీలక అంశాలు.

ప్రతి చాప్టర్‌లో నుంచి బేసిక్స్ క్షుణ్ణంగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 2016, 2019 సం॥రాల ప్రశ్నా పత్రాలను గమనిస్తే, Calculation Oriented ప్రశ్నలు ఎన్ని ఉన్నాయో Concept Oriented ప్రశ్నలు అన్ని ఉన్నాయి. కావున Concept పూర్తిగా తెలియకుండా Short Cuts ను practice చేయడం అంత మంచిది కాదు. Concept కు Short Cuts ను జోడించడం వల్ల అభ్యర్థి ఈ పేపర్‌లోని అంశాలపై పట్టు సాధించగలరు.

Arithmetics :- ఈ విభాగాలో శాతాలు, లాభనష్టాలు-రాయితీలు, బారువడ్డీ, చక్రవడ్డీ, నిష్పత్తి-అనుపాతం, భాగస్వామ్య వ్యాపారం, భిన్నాలు, కాలం-పని, కాలం-దూరం, చాప్టర్‌ల నుండి ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయి. వీటిని ఇదే క్రమంలో చదవడం అభ్యర్థికి ఉపయోగకరం.

Arithmetics నిష్పత్తి-అనుపాతం, శాతాలు, భిన్నాలు కీలక చాప్టర్‌లు Arithmetics లో ప్రశ్నలు చాప్టర్ నుండి వచ్చినా ఈ మూడింటిలో ఏదో ఒక దానిపై ఆధారపడి ఉంటుంది. ఈ మూడింటిలో ప్రాథమిక అంశాలు, ప్రశ్నలు అడిగే విధానం ఒకేలా ఉంటాయి. ఈ మూడింటిని పోలుస్తూ చదువుకోవడం వల్ల Arithmetics అన్ని చాప్టర్స్ పై పట్టు సాధించవచ్చు. Arithmetics లో అని చాప్టర్‌లను విడివిడిగా చదివినప్పటికీ అవన్నీ ఒకే కోవలోకి వస్తాయన్న విషయం అభ్యర్థి నోటీస్‌లో ఉంచుకోవాలి.

ఇక ఈ విభాగంలో వైశాల్యాలు, ఘనపరిమాణాలు ముఖ్యమైన చాప్టర్స్ ఈ రెండు చాప్టర్స్ నుండి 8 నుండి 12 ప్రశ్నలు వరకు వస్తున్నాయి 8 ప్రశ్నలు సాధారణ స్థాయిలో ఉన్నప్పటికి మిగతా 4 ప్రశ్నలు కాస్త కఠినంగా ఉంటున్నాయి. సూత్రాలను నేర్చుకోవడం వీలైనన్ని ఎక్కువ మోడల్స్‌ను ప్రాక్టీసు చేయడం ద్వారా ఈ చాప్టర్స్‌పై పట్టు సాధించవచ్చు.

ఇదే విభాగంలో Data Interpretation నుండి ప్రిలిమినరీ పరీక్షలో 5 ప్రశ్నలు, మెయిన్స్ పరీక్షలో(ఎస్.ఐ) 10 ప్రశ్నలు వస్తున్నాయి. ఈ చాప్టర్‌లో ప్రశ్నలు ఏ స్థాయిలో ఉన్నప్పటికీ అవి నిష్పత్తి, భిన్నాలు, సరాసరి, లాభనష్టాలు, శాతాలు, ఈ ఐదింటిలో ఏదో ఒకదానిపై ఆధారపడి ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే ఈ ప్రశ్నలను సులభంగా సాధించవచ్చు.

Arithmetics లోని అన్ని చాప్టర్స్ నుండి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. కాని ఏ చాప్టర్‌కు నిర్దిష్టమైన Weightage అంటూ లేదు. భాగస్వామ్యం, పైపులు-ట్యాంకులు అనేవి చిన్న చాప్టర్‌లు అయినప్పటికి కొన్ని పరీక్షలలో వీటి నుంచి 7-8 ప్రశ్నల వరకు వచ్చాయి. కాబట్టి ఈ విభాగాలో ఎక్కువ మార్కులు పొందాలంటే ఏ చాప్టర్‌ను నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతి చాప్టర్‌లో కనీసం ప్రాథమిక అంశాలపై పట్టు ఉండాలి.

Arithmetics లో సూత్రాలను బట్టీపట్టి ప్రశ్నలను చదవడం అనేది శ్రేయస్కరం కాదు. సూత్రాల జోలికి వెళ్లకుండా Concept ను Base చేసుకొని చదవడం ఉత్తమం 2016 సం॥లో ఎస్.ఐ. పరీక్షలో 30 పైగా R.S Agarwal పుస్తకాల్లోని ప్రశ్నలు రావడం వల్ల చాలా Inistitutes లో ఆ పుస్తకాన్ని ప్రామాణికంగా తీసుకొని Arithmetics బోధించారు. చాలా మంది అభ్యర్థులుకూడ ఆ పుస్తకాలోని ప్రశ్నలను మాత్రమే ప్రాక్టీస్ చేసుకొని వెళ్లారు. కాని 2019 సం॥లోని పరీక్షలలో ఏ ఒక్కదానిలో కూడ ఈ పుస్తకం నుంచి 2 నుంచి 5 ప్రశ్నల కంటే ఎక్కువ రాలేదు. Competitive Exam లో ఏ ఒక్క పుస్తకాన్ని ప్రామాణికంగా తీసుకోవడం శ్రేయస్కరం కాదు. ఈ విషయం R.S Agarwal పుస్తకాన్ని చదివిన అభ్యర్థులకు ఇప్పటికే అర్థం అయి ఉంటుంది.

Reasoning :- Arithmetics తో పోల్చుకుంటే Reasoning స్కోరింగ్ సబ్జెక్ట్. Arithmetics Concept ప్రాధాన్యత ఉన్న సబ్జెక్ట్ అయితే Reasoning Practice ప్రాధాన్యత ఉన్న సబ్జెక్ట్. దీనిలో ఎన్ని ఎక్కువ ప్రశ్నలను ప్రాక్టీస్ చేయగలిగితే అభ్యర్థి అంతగా రాటుదేలుతాడు.

Reasoning లో విభాగాలు ఉంటాయి. 1) Verbel Reasoning, 2) Non Verbel Reasoning, 3) Logical Reasoning గత ప్రశ్న పత్రాలను గమనిస్తు Verbel Reasoning విభాగాంలో దిశలు-దూరాలు, రక్త సంబంధాలు, సిట్టింగ్ అరెంజ్‌మెంట్, గడియారాలు, క్యాలెండర్, సిరీస్, పోలిక పరీక్ష, భిన్న పరీక్ష, మిస్సింగ్ నెంబర్స్ Coding, decoding, data Sufficiency లాజికల్ వెన్ చిత్రాల నుంచే మొత్తం Reasoning 60 శాతం ప్రశ్నల వరకు వస్తున్నాయి సరియైన ప్రాక్టీస్ ద్వారా వీటిలో అత్యధికంగా స్కోర్ చేయవచ్చు.

రెండవ విభాగమైన Non Verbel Reasoning నుండి ఘనాలు, పాచికలు, పటాలను పూరించుట, రేఖాచిత్రపటాలను లెక్కించడం, మిర్రర్ ఇమేజ్, వాటర్ ఇమేజ్ నుండి రెగ్యులర్‌గా ప్రశ్నలు వస్తున్నాయి. ఈ విభాగం నుంచి వచ్చే ప్రశ్నలు కాస్త సులభంగానే ఉంటున్నాయి. ఈ చాప్టర్స్‌ను కాస్త ప్రాక్టీస్ చేసినాకూడా వీనిలో గరిష్ఠ మార్కులను పొందవచ్చు.

మూడవ విభాగమైన Logical Reasoning లో ప్రశ్నలు కాస్త లాజికల్‌గా, కాస్త అసంబద్ధంగా ఉంటాయి. సాధారణంగా అభ్యర్థులు ఈ విభాగాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు సరియైన ప్రాక్టీస్ ద్వారా ఈ విభాగంలో బాగా స్కోర్ చేయవచ్చు. ఈ విభాగంలో ప్రకటనలు-నిర్ణయాలు, తీర్మానాలు, వాదనలు, భావించే అంశాలు అనే చాప్టర్స్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. ఈ ప్రశ్నల, ఆర్థిక, సామాజిక రాజకీయ, విద్యాసంబంధమైన అంశాల నుండి ఉంటాయి. ముఖ్యంగా ఇటీవల జరిగిన ప్రాంతీయ మరియు జాతీయ అంశాలు ఆధారంగా వీటిపై ప్రశ్నలు ఉండవచ్చు, ఇది ఒక రకంగా Administrative Aptiture సంఘటన జరిగినప్పుడు ఒక ప్రభుత్వ అధికారిగా నీవు ఎలాంటి నిర్ణయం తీసుకొంటావు అనే కోణంలో ప్రశ్నలు కొనసాగుతాయి. ఈ విభాగంలోనే ప్రకటనలు – వాదానలు చాప్టర్ నుంచి వచ్చే ప్రశ్నలు సైన్స్, చరిత్ర, ఎకనామిక్స్ లాంటి సబ్జెక్ట్‌లోని Parts మీద ఆధారపడి ఉంటాయి. జనరల్ స్టడీస్ పై పట్టు ఉన్నవారు ఈ ప్రశ్నలను సులభంగా సాధించగలరు.

ఇదే విభాగంలోని దాటా సఫిసియెన్సీ అనే చాప్టర్‌లో ఇచ్చిన దాటా ను అభ్యర్థి గణిత సమస్యా సాధనలో ఎలా ఉపయోగించుకుంటాడు' అనే విషయాన్ని పరీక్షించడం జరుగుతుంది. 2019 ఆంధ్రప్రదేశ్ ఎస్.ఐ. మెయిన్స్‌లో ఈ అంశం నుండి 16 ప్రశ్నలు వచ్చాయి. ఈ చాప్టర్‌లో ప్రశ్నలు Arithmetics, Reasoning, Pure Maths దేని నుంచి అయినా రావచ్చు. ఈ చాప్టర్‌కు పరిధి ఎక్కువ అయినప్పటికి దీనిని ప్రత్యేకంగా చదవాల్సిన అవసరం లేదు పై మూడు విభాగాలను చదివిన తరువాత ఈ చాప్టర్‌లోని కొన్ని ప్రశ్నలను ప్రాక్టీస్ చేస్తే సరిపోతుంది. వాటిని ప్రాక్టీస్ చేయడం వల్ల అభ్యర్థి పై మూడు సబ్జెక్ట్ Enrich కావడానికి కూడా అవకాశం ఉంది.

Pure Maths ఈ సబ్జెక్ట్ నుంచి 2012 ఎస్.ఐ. పరీక్షలో గరిష్ఠంగా ప్రశ్నలు వచ్చాయి ఆ తరువాత 2016 సం॥ పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో దీనికి ప్రాధాన్యత తగ్గింది. మళ్లీ 2019 సం॥ లో ఈ విభాగం నుంచి 20 నుంచి 30 ప్రశ్నలు వరకు వచ్చాయి. గత ప్రశ్న పత్రాలను విశ్లేషిస్తే ఈ విభాగంలో సంఖ్యాశాస్త్రం నుంచి 8 నుంచి 10 ప్రశ్నలు వస్తున్నాయి.

ఈ విభాగంలో తర్వాత ప్రాధాన్యత ఉన్న చాప్టర్స్ రేఖాగణితం, సాంఖ్యాకశాస్త్రం, శ్రేఢులు, సంభావ్యత, బీజగణితం, త్రికోణమితి, ఈ విభాగం నుంచి ఇచ్చిన 30 ప్రశ్నలలో 20 ప్రశ్నల ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పటికీ మిగతా 10 ప్రశ్నల స్థాయి కాస్త కఠినంగా ఉంది. కావున Pure Maths ప్రాథమిక స్థాయిలోని ప్రశ్నలను (టెంత్ క్లాస్ స్టాండర్డ్) సాధన చేయడం మంచిది. సాధారణంగా నాన్‌మాథ్స్ అభ్యర్థులు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంటారు. అలా కాకుండా పైన తెలిపిన చాప్టర్స్‌లో బేసిక్స్‌ను చదువుకోవడం వల్ల Pure Maths నుంచి గరిష్ఠ మార్కులను పొందవచ్చు.

అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే కోచింగ్, ఉద్యోగం సాధించాలనే తపనతో కూడిన ప్రణాళిక బద్ధమైన సాధనతో Maths, Non Maths ఏ అభ్యర్థి అయినా పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలో విజయం సాధించడం అసాధ్యంకాదు.

Venkat Prasad, *Arithmetic & Reasoning* | **Badrinath,** *Reasoning* | **Chanakya,** *Arithmetic & Pure Maths*

జనరల్ స్టడీస్‌లో...

ఎస్.ఐ. పోస్టుల రాతపరీక్షలో పేపర్-4 జనరల్ స్టడీస్‌కు సంబంధించింది. ఇందులో భారతదేశ చరిత్ర, భూగోళ శాస్త్రం, పౌరశాస్త్రం, భౌతిక, రసాయన, జీవశాస్త్రాలు, శాస్త్ర, సాంకేతిక రంగాలు, అర్థశాస్త్రం, వర్తమాన విషయాలు, జనరల్ నాలెడ్జ్ అంశాలపై 200 ప్రశ్నలుడుగుతారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు.

చరిత్ర : ఇందులో భారత జాతీయోద్యమం, భారతదేశ మేధోపరమైన జాగృతి, సింధూ, ఆర్య నాగరికతలు, జైన-బౌద్ధ మతాలు, ఢిల్లీ సుల్తానులు, వివిధ రాజవంశాలు, సిపాయిల తిరుగుబాటు ముఖ్యమైన అంశాలు భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి మితవాదుల వివాదాలు అతివాదుల విధానాలు, గాంధీయుగ ఘట్టాలను విస్తృతంగా చదవాలి. ఆయా రాజవంశీయుల పరిపాలనా కాలం నాటి ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, సాంస్కృతిక మార్పులు, కళలు, విధులు, రాజకీయ పరిపాలనా విధానం తప్పనిసరిగా అధ్యయనం చేయాలి.

తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావ దశలోని తెలంగాణ భావన (1948-1970), తెలంగాణ సమీకరణ దశ(1971-1990), తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు(1991-2014) అంశాలు చేర్చారు.

భూగోళ శాస్త్రం : ఇందులోని ప్రశ్నల్ని భారత భౌగోళిక అంశాలపై ఉంటాయి. భారతదేశ ఉనికి, క్షేత్రీయ అమరిక, మృత్తికలు, సహజ ఉద్భిజ సంపద, శీతోష్ణస్థితి, జనాభా, నీటిపారుదల వ్యవస్థ, వ్యవసాయం, ఖనిజాలు, పరిశ్రమలు, రవాణా సౌకర్యం, రహదారులు మొదలైన అంశాలు ముఖ్యమే ఉంటాయి. దేశ, రాష్ట్ర అంశాలను విభజించుకొని, మ్యాపు ఆధారంగా క్షుణ్ణంగా చదివితే ఈ విభాగంపై పట్టు సాధించవచ్చు

భౌతిక, జీవ శాస్త్రాలు : ఎక్కువ మంది అభ్యర్థులు భౌతిక, రసాయన శాస్త్రాలను కష్టంగా భావిస్తారు. ఈ విభాగంలో సమస్యాత్మక ప్రశ్నలతోపాటు కొన్ని సూత్రాలపై ప్రశ్నలు అడగటమే దీనికి కారణం. కానీ ఈ ప్రశ్నలన్నీ పదో తరగతి స్థాయిలోనే ఉంటున్నాయి. పదో తరగతి సిలబస్‌ను బాగా చదివితే మంచి మార్కులు తెచ్చుకోవచ్చు ముఖ్యంగా ధ్వని, విద్యుత్, కాంతి, అయస్కాంతం, గతి శాస్త్రం; రసాయన శాస్త్రంలో రసాయన బంధం, మూలకాల వర్గీకరణ, ఆమ్లాలు, క్షారాలు, కర్బన రసాయన శాస్త్రం, తదితర ముఖ్యమైన అంశాలను క్షుణ్ణంగా చదవాలి.

జీవ శాస్త్ర విభాగంలో : జీవుల జీవన విధానం, జంతువుల్లో నియంత్రణ, సమన్వయం, శ్వాసక్రియ, పోషణ, మానవ విజ్ఞానం, విటమిన్లు, వ్యాధులు, రక్త గ్రూపుల అంశాలుంటాయి.

జనరల్ స్టడీస్‌లో శాస్త్ర, సాంకేతిక రంగం పై అడిగే ప్రశ్నలు చాలా కీలకమైనవి. ఇందులో శాస్త్ర సాంకేతిక రంగాల్లోని వర్తమాన విషయాలను తెలుసుకోవాలి ముఖ్యంగా నానోటెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనలు, భూకంపాలు, సునామీ, ఉపగ్రహాలు, క్యోటో ఒప్పందం, భారత రక్షణ వ్యవస్థలోని ఖండాంతర్గామి క్షిపణులు, యుద్ధనౌకలు యుద్ధ విమానాలు, యుద్ధ క్షిపణులు, తదితర అంశాలను అధ్యయనం చేయాలి.

జనరల్ స్టడీస్‌లో అర్థశాస్త్రం పరిధి చాలా తక్కువ. దీనిలో గ్రామీణాభివృద్ధి, సహకార సంఘాలు, ప్రణాళికలు, బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక సంస్కరణలు, మొదలైన అంశాల నుంచి ఎక్కువగా ప్రశ్నలడుగుతారు.

జి.కె. కరెంట్ అఫైర్స్ : ఈ విభాగం పరిధి విస్తృతం. చాలా ముఖ్యమైంది కూడా. కరెంట్ అఫైర్స్‌లో ముఖ్యంగా అంతర్జాతీయ సంస్థలు, ఇటీవల జరిగిన సమావేశాలు, క్రీడా విషయాలు, జాతీయ బహుమతులు, కమిటీలు, ఇటీవల వివాదాస్పదమైన ప్రాజెక్టులు, కేంద్ర రాష్ట్ర పథకాలు, ఇటీవలి గ్రంథాలు - రచయితలు, అవార్డులు, కేంద్రవాద సంస్థలు, ప్రధానమైన ప్రాజెక్టులు, క్రీడలు, తదితర అంశాలను చదవాలి.

జి.కె. లో ముఖ్యమైన రోజులు, ప్రధాన మతాలు, ప్రముఖుల నివాస గృహాలు, రాష్ట్ర, దేశ ముఖ్యమైన నృత్యాలు, ప్రధాన ఉద్యమాలు, అణువిద్యుత్ కేంద్రాలు, పురాతన కట్టడాలు, భాషలు, ప్రధాన గ్రంథాలు, క్రీడలు మొదలైన అంశాల నుంచి ప్రశ్నలడుగుతున్నారు.

ఇండియన్ పాలిటీలో... ప్రజాస్వామ్యం, భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లు, రాజ్యాంగ చరిత్ర, లక్షణాలు, కేంద్ర, రాష్ట్ర పాలనా వ్యవస్థలు, ఐక్యరాజ్య సమితి, స్థానిక పరిపాలన, భారత న్యాయవ్యవస్థ, రాజ్యాంగబద్ధ సంస్థలు, రాష్ట్ర రాజకీయాల పరంగా ముఖ్యమంత్రి, ఎన్నికలు, మంత్రి మండలి, గవర్నర్ అంశాలపై ప్రశ్నలు రావచ్చు.

పౌర శాస్త్రంలోని ప్రతి చాప్టర్‌ను వర్తమాన విషయాలకు అన్వయించి చదవాలి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, గవర్నర్, వారి అధికారాలు, ఎన్నిక విధానం, అధికారాలు, జీతభత్యాలను పట్టికలాగ తయారుచేసి, పోల్చి చూసుకుంటే త్వరగా అవగాహన ఏర్పడుతుంది.

పర్యావరణ టెస్ట్ అంశాలు వీటితో పాటు పర్యావరణ టెస్ట్ అంశాలు, మానవీయ విలువలు, సామాజిక అవగాహన, బలహీన వర్గాలకు సంబంధించిన అంశాలపట్ల సున్నితత్వం ఎమోషనల్ ఇంటలిజెన్స్ అంశాలను అదనంగా చేర్చారు.

రాత పరీక్షకు ప్రాధాన్యం :

✠ ఎస్.ఐ., కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షల మీద ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి రాత పరీక్షను నిర్లక్ష్యం చేస్తుంటారు. శారీరక పరీక్షలు పూర్తయ్యాక రాత పరీక్షకు తక్కువ సమయం ఉంటుంది. దీని వల్ల సగం సిలబస్ కూడా పూర్తి చేయలేరు.

✠ ఉద్యోగాన్ని నిర్ణయించేది రాతపరీక్షే కాబట్టి అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షకు ఉదయం రెండు గంటలు కేటాయించి రాతపరీక్షకే మిగతా సమయం వెచ్చించాలి.

✠ ఇంగ్లీషు పేపర్ గురించి భయపడవద్దు అందులో అర్హత మార్కులు సాధిస్తే చాలు. దీని కోసం ఇంగ్లీష్ నోట్స్‌తో పాటు ఆంగ్ల దినపత్రికలోని అంశాలను తెలుగులోకి, తెలుగు పత్రికలోని ఆంగ్లంలోకి అనువదించుకోవాలి. ఈ సాధన ద్వారా వ్యాసం, రిపోర్ట్ రైటింగ్, లెటర్ రైటింగ్ అన్సర్ చేయగలరు.

✠ జనరల్ స్టడీస్‌లోని జాగ్రఫీ, పాలిటీ, చరిత్ర సబ్జెక్టులకు హైస్కూలు స్థాయి సోషల్ స్టడీస్ పుస్తకాలు తప్పకుండా చదవాలి

✠ శిక్షణ సంస్థల నోట్సుతోపాటు ప్రతి సబ్జెక్టులకు వర్తమాన విషయాలను అన్వయించుకొని సొంత నోట్సు తయారు చేసుకోవాలి.

యద్భావం తద్ భవతి — Wish you all the best

Toppers Faculty Team